www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -232 మంగళవారం 25 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి

## స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ


**జిల్లాల వారీగా రిజర్వేషన్ల గెజిట్లు**

**సర్కార్‌కు సమర్పించిన కలెక్టర్లు**

**హైకోర్టు విచారణ నేటికి వాయిదా**

**తేలని 27 జీపీల ఎన్నికల పంచాయితీ**

హైదరాబాద్**నవంబర్ 24ప్రజావినికిడి**
పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు సోమవారం లేఖ రాసింది. రిజర్వేషన్ల ప్రక్రియ వివరాలను సమర్పించిన ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపింది. అన్ని జిల్లాల కలెక్టర్లు సమర్పించిన సర్పంచ్, వార్డు సభ్యుల గెజిట్‌లను ప్రభుత్వం ఎస్ఈసీకి పంపింది. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. గత రెండు రోజులుగా దీనికి సంబంధించి తీవ్ర కసరత్తు చేసిందిమిగతా 2లో...






## కొత్త సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

# ప్రమాణస్వీకారం

**కొత్త సీజేఐకి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధాని నరేంద్ర మోదీ**

**2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్**

**పలువురు కేంద్ర మంత్రులు, విదేశీ న్యాయమూర్తులు హాజరు**

ఢిలీ **నవంబర్ 24ప్రజావినికిడి**
భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జస్టిస్ సూర్యకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్' లో పేర్కొన్నారు.అనేక చారిత్రాత్మక తీర్పుల్లో భాగస్వామి అయిన జస్టిస్ సూర్యకాంత్, ఇటీవలి సంప్రదాయానికి భిన్నంగా దైవసాక్షిగా హిందీలో ప్రమాణం చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, హర్యానా ముఖ్యమంత్రి నాయిబ్ సింగ్ సైనీ హాజరయ్యారుమిగతా 2లో...

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్

**కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్**

**అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం**

**సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**

కొడంగల్, **నవంబర్ 24ప్రజావినికిడి**
మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు.మిగతా 2లో...



# మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

**విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**అధికారులతో డిప్యూటి సిఎం వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్, **నవంబర్ 24ప్రజావినికిడి**
రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ మిగతా 2లో...





## అమెరికా ఆంక్షలు.. భారీ డిస్కౌంట్‌తో భారత్‌కు రష్యా చమురు

**రష్యా సంస్థలపై అమెరికా ఆంక్షలు**

**రెండేళ్లలో ఎన్నడూ లేనంత తగ్గింపుకు చమురు**

**బ్యారెల్‌కు ఏడు డాలర్ల వరకు తగ్గింపు ధర**

రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు విధించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, భారత్ కు భారీ డిస్కౌంట్‌తో ఆయిల్ విక్రయించేందుకు రష్యా సిద్ధమైంది. రష్యా అగ్రశ్రేణి చమురు ఉత్పత్తి సంస్థలైన రాస్‌నెఫ్ట్, లుకోయిల్‌లపై అమెరికా విధించిన ఆంక్షలు అమలులోకి వచ్చాయి. దీంతో క్రూడాయిల్ ధరలు భారీగా పతనమయ్యాయి. ఫలితంగా రష్యా నుంచి భారత్‌కు సరఫరా అయ్యే ముడి చమురు ధరలు గత రెండేళ్లలో ఎన్నడూ లేనంత తక్కువకు చేరాయి.
మిగతా 2లో...

## విద్య ద్వారానే సమాజంలో మార్పు



**సమాజంలో మార్పు కోసమే నైతిక విలువలతో కూడిన విద్య: మంత్రి నారా లోకేశ్**

**మహిళలను గౌరవించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు తెస్తున్నామన్న లోకేశ్**

**పెట్టుబడులతో పాటు నైతిక విలువల్లోనూ ఏపీని అగ్రగామిగా నిలుపుతామన ధీమా**

**తల్లిదండ్రుల నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలని పిలుపు**

**నవంబర్ 24ప్రజావినికిడి**
నైతిక విలువలతో కూడిన విద్య ద్వారానే సమాజంలో ఆశించిన మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పెట్టుబడుల ఆకర్షణలోనే కాకుండా, నైతిక విలువలను పెంపొందించడంలోనూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలుపుతామని ఆయన ఉద్ఘాటించారు.
మిగతా 2లో...

## హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠాలపై ఎస్ఓటీ ఉక్కుపాదం

**ఒకేసారి 8 మంది డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేసిన మాదాపూర్ ఎస్ఓటీ**

**న్యూ ఇయర్ వేడుకలే లక్ష్యంగా బెంగళూరు నుంచి డ్రగ్స్ సరఫరా**

**నిందితుల నుంచి హెరాయిన్, ఎండీఎంఏ, గంజాయి స్వాధీనం**



2లో.

# ఆయుధాలు వదిలేస్తాం

## మావోయిస్టుల బహిరంగ లేఖ..

**ఫిబ్రవరి వరకు సమయం కోరిన మావోయిస్టులు**

**భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్లు ఆపేయాలని డిమాండ్**

**ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర లను ఉద్దేశించి లేఖ**

**నవంబర్ 24ప్రజావినికిడి**
మావోయిస్టులపై సీరియస్ గా దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చిలోగా మావోయిస్టులను ఏరివేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఇందులో భాగంగా భద్రతా బలగాలతో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ
మిగతా 2లో...



# కాంగ్రెస్ ద్రోహం

**కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తాం**


**42శాతం ఇవ్వకుండా దేశమంతా రాహుల్ ప్రయారం**

**రాహుల్ బిసి వ్యతిరేకతను ఢిల్లీలోనే ఎండగడతాం**

**వచ్చే పార్లమెంటులో దీనిపై రాహుల్ చర్చించాలి**

**బిఆర్ఎస్ నేతల సమావేశంలో కెటిఆర్ వెల్లడి**

హైదరాబాద్,**నవంబర్ 24ప్రజావినికిడి**
బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు.మిగతా 2లో...




## బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర కన్నుమూత

**కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ధర్మేంద్ర**

**ఇటీవల బీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న ధర్మేంద్ర**

**డిశ్చార్జ్ తర్వాత ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్న బాలీవుడ్ నటుడు**



2లో.

# ఆయుధాలు వదిలేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మావోయిస్టులకు లొంగిపోవాలని సూచించింది. ఇటీవల జరిగిన పలు ఎన్ కౌంటర్లలో మావోయిస్టు కీలక నేతలు మరణించిన విషయం తెలిసిందే. పలువురు మావోయిస్టులు ఆయుధాలు వదిలిపెట్టి ప్రభుత్వానికి లొంగిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా మావోయిస్టులు ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. ఆయుధాలు వదిలిపెట్టి లొంగిపోవాలన్న ప్రభుత్వ సూచనపై ఈ లేఖలో సానుకూలంగా స్పందించారు.
అయితే, ఆయుధాలు వదిలేందుకు తమకు కొంత సమయం కావాలని, వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సమయం ఇస్తే లొంగిపోతామని పేర్కొన్నారు. అప్పటి వరకు కూంబింగ్ ఆపరేషన్లను ఆపేయాలని, అడవులను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలను వెనక్కి పిలిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కూంబింగ్ ఆపరేషన్లు వెంటనే నిలిపివేయాలని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మావోయిస్టులు తమ లేఖలో విజ్ఞప్తి చేశారు. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈమేరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్(ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది.
"ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ ఆయుధాలను వదిలి వేయాలని భావిస్తోంది. అయితే, ఇందుకు ఫిబ్రవరి 15 వరకు సమయం కావాలి. ఈమేరకు గడువు ఇవ్వాలని ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. ఆయుధాలను వదిలి పెట్టాలన్న నిర్ణయంపై సహచరులను సంప్రదించి అందరి ఆమోదం పొందేందుకు సమయం పడుతుంది. కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. ఈ సమయంలో పీఎల్జీఏ వారోత్సవాన్ని నిర్వహించడం సహా అన్ని కార్యకలాపాలను ఆపేస్తాం. అదే సమయంలో కూంబింగ్ ఆపరేషన్లను ఆపేయాలని ప్రభుత్వాలను కోరుతున్నాం" అని మావోయిస్టులు తమ లేఖలో పేర్కొన్నారు.

## కొత్త సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం



(మొదటి పేజీ తరువాయి)

వీరితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, భూటాన్, కెన్యా, మలేషియా, బ్రెజిల్, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల ప్రధాన న్యాయమూర్తులు, ఇతర న్యాయమూర్తులు కూడా పాల్గొన్నారు.
జస్టిస్ సూర్యకాంత్ సుమారు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును జస్టిస్ భూషణ్ ఆర్ గవాయ్ సిఫార్సు చేయగా, అక్టోబర్ 30న కేంద్ర ప్రభుత్వం ఆయన నియామకానికి ఆమోదం తెలిపింది. 1962 ఫిబ్రవరి 10న హర్యానాలో జన్మించిన జస్టిస్ సూర్యకాంత్, 1984లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 2000వ సంవత్సరంలో హర్యానాకు అత్యంత పిన్న వయస్కుడైన అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. అనంతరం పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆయన జాతీయ న్యాయ సేవల అథారిటీ (నల్సా)లో కూడా కీలక సేవలు అందించారు.

## అమెరికా ఆంక్షలు.. భారీ డిస్కౌంట్‌తో భారత్‌కు రష్యా చమురు

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా ఆంక్షలు రష్యా చమురు వ్యాపారంపై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో రష్యా ప్రధాన చమురు ఉరల్స్‌ను డెలివరీ ఆధారంగా బ్రెంట్ ముడి చమురు కంటే బ్యారెల్‌కు ఏడు డాలర్ల వరకు తగ్గింపుతో భారత రిఫైనరీలకు అందించేందుకు రష్యా సిద్ధమైంది. ఆంక్షలు లేనప్పుడు ఈ తగ్గింపు మూడు డాలర్లుగా ఉండగా, ఇప్పుడు రెండింతలు అయింది. తాజా తగ్గింపు ధరతో వచ్చే చమురు డిసెంబర్ నెలలో లోడ్ అయి జనవరిలో భారత్‌కు చేరే అవకాశం ఉంది. మూడేళ్ల క్రితం ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత నుంచి తక్కువ ధరల కారణంగా రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తోంది. నవంబర్ 21 నుంచి అమెరికా ఆంక్షలు అమల్లోకి రావడంతో భారతీయ రిఫైనరీలు రష్యా చమురు ఆర్డర్లను కొంతకాలం నిలిపివేశాయి. ఈ వారంలో ఉరల్స్ చమురు ధర భారీగా తగ్గడంతో భారత రిఫైనరీలు తిరిగి కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపాయి. ఆంక్షలు లేని సంస్థల నుంచి చమురు కొనుగోలుకు సిద్ధమయ్యాయి.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠాలపై ఎస్ఓటీ ఉక్కుపాదం

**హైదరాబాద్ నవంబర్ 24ప్రజావినికిడి**

హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకలను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయించేందుకు యత్నిస్తున్న ముఠాలపై మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేశారు. ఒకేసారి మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, 8 మంది డ్రగ్స్ పెడ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి భారీగా హెరాయిన్, ఎండీఎంఏ, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
వివరాల్లోకి వెళితే... చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపినగర్ వద్ద బస్సులో డ్రగ్స్ తరలిస్తున్న ముఠాను పక్కా సమాచారంతో పట్టుకున్నారు. బెంగళూరు నుంచి న్యూ ఇయర్ ఈవెంట్ల కోసం డ్రగ్స్ తీసుకువస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 15 గ్రాముల ఎండీఎంఏ, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో 4.5 గ్రాముల హెరాయిన్ అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. మరోవైపు, కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిపిన దాడిలో 42 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడులపై సంబంధిత పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేసి, నిందితులను విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి)

బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అన్ని రిజర్వేషన్లతోపాటు, లాటరీ విధానంలో మహిళా రిజర్వేషన్లను కూడా పూర్తి చేసింది. ప్రభుత్వ అభ్యర్థన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,733 పంచాయతీల్లోని 1,12,288 వార్డుల్లో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. కాగా పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ల పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరగాల్సింది. అయితే, ప్రధాన న్యాయమూర్తి సెలవులో ఉండటంతో విచారణ జరగలేదు. మంగళవారం విచారణ తర్వాత హైకోర్టు ఇచ్చే ఆదేశాలకనుగుణంగా నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా సిద్ధంగా ఉంది.

**ఎన్నికలకు సిద్ధంగా ఉండండి: రాణికుముదిని**

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై ఆమె జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల్లో గుర్తించిన పోలింగ్ స్టేషన్ల వారీగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్స్‌ల తరలింపునకు సంబంధించి రవాణా తదితర అంశాలపై వారికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ, ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**27 జీపీల్లో ఎన్నికలు వాయిదా**

రాష్ట్రంలోని 27 పంచాయతీల్లో కోర్టు కేసులు, ఇతర వివాదాల వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. అందులో ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25 గ్రామాలతో పాటు కరీంనగర్ జిల్లా వి.సైదాపూర్ మండలంలోని రెండు గ్రామాలు ఉన్నట్టు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తెలిపారు. మంగపేట మండలం: 1).కమలాపూర్ 2)నర్సాపూర్ బోరే 3).కొమటి పల్లి 4).కొత్తూరు మొట్ల గూడెం 5).చెరుపల్లి 6).బాలన్నగూడెం 7).నర్సాయిగూడెం, 8).బుచ్చంపేట, 9).తిమ్మంపేట 10).మంగపేట 11).మల్లూరు 12).కొత్త మల్లూరు 13).నర్సింహసాగర్, 14).పూరేడుపల్లి, 15).రమణక్కపేట, 16).చుంచుపల్లి 17).వడగూడెం, 18).రాజుపేట, 19).రామచంద్రునిపేట, 20).వాగొడ్డుగూడెం, 21).కోతిగూడెం, 22).బ్రహ్మణపల్లి, 23).అక్కినపల్లి మల్లారం, 24).దోమెడ, 25).నిమ్మనగూడెం. సైదాపూర్ మండలం: 1).కుర్మపల్లి, 2).రామచంద్రాపూర్

# విద్య ద్వారానే సమాజంలో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన 'నైతిక విలువల'పై రాష్ట్రస్థాయి విద్యా సదస్సులో లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "సమాజంలో నైతిక విలువలను పెంపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు సంకల్పించారు. ఈ పవిత్రమైన బాధ్యతను నాపై ఉంచారు. దీనికోసం ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిని కేబినెట్ ర్యాంకు హోదాతో ప్రభుత్వ సలహాదారుగా నియమించాం. ఎంతోమంది పదవుల కోసం ఆరాటపడతారు. కానీ చాగంటి గారు పదవిని స్వీకరించిన తర్వాత కనీసం ప్రభుత్వ వాహనం గానీ, ఇతర సౌకర్యాలు గానీ తీసుకోలేదు. ఆయన సెల్ ఫోన్ బిల్లు కూడా ఆయనే చెల్లించుకుంటున్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మార్గనిర్దేశంలో మీ భవిష్యత్తు కోసం నైతిక విలువల పుస్తకాలను రూపొందిస్తున్నాం" అని తెలిపారు.



**విద్యా వ్యవస్థలో సంస్కరణలు**

ప్రభుత్వం విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలను లోకేశ్ ఏకరువు పెట్టారు. "కేవలం 150 రోజుల్లో ఒక్క లిటిగేషన్ లేకుండా 16,347 టీచర్ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేశాం. టీచర్ల బదిలీల కోసం పారదర్శకమైన చట్టం తెచ్చాం. కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేస్తున్నాం. విద్యార్థులకు అందించే కిట్స్‌పై నాయకుల ఫోటోలు తొలగించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు పెట్టాం. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టాం. ప్రతి శనివారాన్ని 'నో బ్యాగ్ డే'గా ప్రకటించాం. తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది" అని విద్యార్థులకు సూచించారు.
ఈ బృహత్తర కార్యక్రమంలో చాగంటి కోటేశ్వరరావు గారు తమకు దిశానిర్దేశం చేయాలని లోకేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బ్జడెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బ్జడెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ వర్గాలకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడూ చేసిన దాఖలాలు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా కుల వృత్తులకు సహకారం అందించడం నుంచి మొదలుకొని విద్యారంగంలో ఏర్పాటుచేసిన విద్యా సంస్థల వరకు బీసీ వర్గాలకు కేసీఆర్ చేసిన మేలును తెలంగాణలోని బీసీలు గుర్తుంచుకున్నారని, వారంతా కేసీఆర్ వెంటే ఉన్నారని తెలిపారు.
ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్.. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో చేస్తున్న మోసంపై ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న మోసాన్ని పార్టీ నేతలంతా ప్రజల్లోకి తీసుకువెళ్తారని తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను త్వరలోనే పార్టీకి అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, జోగు రామన్న, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర కన్నుమూత

బాలీవుడ్ ప్రముఖ నటుడు ధర్మేంద్ర (89) కన్నుమూశారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఇటీవల ఆయన ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకున్నారు. డిశ్చార్జ్ అయ్యాక ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. 300కు పైగా చిత్రాల్లో నటించిన ఆయన యాక్షన్ కింగ్‌గా, బాలీవుడ్ హీ-మ్యాన్‌గా గుర్తింపు పొందారు. భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యంత విజయవంతమైన నటులలో ధర్మేంద్ర ఒకరు. ఆరు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు వచ్చాయి. ధర్మేంద్రకు ఇద్దరు భార్యలు కాగా, ఒకరు ప్రకాశ్ కౌర్, మరొకరు హేమమాలిని. ఆయనకు ఆరుగురు పిల్లలు ఉన్నారు. ఆయన సూపర్ హిట్ చిత్రాల్లో షోలే, ధరమ్ వీర్, సీతా ఔర్ గీతా, చుప్కే చుప్కే, గజబ్, దో దిశాయే, ఆంఖే, షికార్, ఆయా సావన్ ఝూమ్ కే, జీవన్ మృత్యు, మేరా గావ్ మేరా దేశ్, యాదోం కీ బారాత్ సహా మరెన్నో ఉన్నాయి. 1935 డిసెంబర్ 5వ తేదీన జన్మించిన ధర్మేంద్ర అసలు పేరు ధరమ్ సింగ్ డియోల్. సన్నీ డియోల్, బాబీ డియోల్, ఇషా డియోల్ ఆయన సంతానమే. 1960లో 'దిల్ భీ తేరా హమ్ భీ తేరా'తో ధర్మేంద్ర నటుడిగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. ఆయన చివరి చిత్రం 'ఇక్కీస్' త్వరలో విడుదల కానుంది. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి బీజేపీ ఎంపీగా గెలుపొందారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు
ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం. త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రామలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (ఉఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్‌డీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు. ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. అక్కా చె÷-లెల్లెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు నిధులను ప్రభుత్వం
విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 25 నవంబర్ 2025

## ఘనంగా ముద్ద మల్లికార్జున్ యాదవ్ జన్మదిన వేడుకలు



**ప్రజావినికిడి (బోయిన్పల్లి):**ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కుమారుడు ముద్దు మల్లికార్జున్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బోయిన్పల్లి కళ్యాణి థియేటర్ సమీపంలో గుంటుకు శ్రీనివాస్ యాదవ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్ కార్యక్రమానికి హాజరై అనంతరం తన పుట్టినరోజు పురస్కరించుకొని కాలనీలో వివిధ ప్రాంతాల్లో కేక్ కటింగ్ చేసినందుకు ఆనందంగా ఉందని తన పుట్టినరోజు వేడుకలను ఎంతో ఘనంగా తన అభిమానులు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ కాలనీకి చెందిన బిట్టు యాదవ్, పిట్ల రాజు, ముదిరాజ్,లికేష్ యాదవ్,భాస్కర్ రాంపతీ,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు (ఎస్ టి పి) నీటి శుద్ధి కేంద్రానికి
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..





**ప్రజావినికిడి ,(మహేశ్వరం):**
మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో తుక్కుగూడ ప్రాంతంలో 10 ఎంఎల్ డి సామర్థ్యంతో, ?25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కాలుష్య నీటి శుద్ధి కేంద్రం (ఎస్ టి పి) కు మాజీ మంత్రి, మహేశ్వరంఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఇళ్ల నుంచి,అపార్ట్మెంట్ల నుంచి,పరిశ్రమల నుంచి వచ్చే మురుగు నీటిని శుద్ధి చేయడం ఈ ప్లాంట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.మురుగు నీటిలో ఉండే హానికారక రసాయనాలు, దుర్వాసనలు, కాలుష్యాన్ని పూర్తిగా తొలగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ఈ ఎస్ టి పి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.శుద్ధిచేసిన నీటిని తోటలకు పార్కులకు కూలింగ్ టవర్లకుచెరువుల్లో నీటి నిల్వ పెంచడానికివినియోగించేలా ఈ కేంద్రం రూపుదిద్దుకుంటుందని ఎమ్మెల్యే వివరించారు. ఈకార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి,హెచ్ఎండబ్ల్యు ఎస్ఎస్బి అధికారులు సి.జి.ఎం సుజాత,డి.జిఎం రాజ్కుమార్, మేనేజర్ భానుచందర్, అలాగే తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ నాయనంపల్లి శ్రీనివాస్



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా ఆరుట్ల గ్రామానికి చెందిన డాక్టర్ నాయనంపల్లి శ్రీనివాస్ ను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నియామక పత్రాన్ని డాక్టర్ నాయనంపల్లి శ్రీనివాస్ కు జాజుల శ్రీనివాస్ గౌడ్ హైదరాబాదులోని బీసీ భవన్ లో అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయనంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీలను రాజకీయ చైతన్యం చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.అదేవిధంగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి బాధ్యతలు కూడా నాకు అప్పజెప్పినందున జిల్లాలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బిసి ఉద్యమ నిర్మాణాన్ని చేపడతానని స్పష్టం చేశారు.నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం వర్కింగ్ చైర్మెన్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకులు మాచర్ల రామకృష్ణ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి వెంకటేష్,రాష్ట్ర నాయకులు మధు యాదవ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనెకంటి నవీన్,బీసీ,యువజన సంఘం రాష్ట్ర నాయకులు బండిగారి రాజు,బీసీ యువజన సంఘం స్టేట్ సెక్రటరీ కర్రె శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణమ్మ నిధులతో
# గ్రామాల్లో 26ఐమాక్స్ లైట్ల ప్రారంభం

**పాలమూరు అభివృద్ధిలో మరో ముందడుగు - షాద్నగర్ నియోజకవర్గంలో 26ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన అరుణమ్మ..**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పాలమూరు పార్లమెంటు పరిధిలోని షాద్ నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ నిధుల ద్వారా మంజూరు చేయబడిన ఐమాక్స్ లైట్లను ఈ రోజు వర్చువల్ విధానంలో ఎంపీ ఘనంగా ప్రారంభించారు.ప్రజల భద్రత,గ్రామాల అభివృద్ధి,రహదారి సౌకర్యాల మెరుగుదల కోసం ఈ ఐమాక్స్ లైట్లు ఎంతో ఉపయోగపడతాయని అరుణమ్మ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఎంపీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పాలమూరు ప్రాంత అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని ఎంపీ అన్నారు.విద్య, వైద్యం,రహదారులు, తాగునీరు,విద్యుత్, గ్రామీణ సౌకర్యాల అభివృద్ధిలో తనవంతు నిధులను కేటాయిస్తూ ప్రజలు అభివృద్ధి ఫలితాలు ప్రత్యక్షంగా అనుభవించేలా చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు పద్మజా, పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేష్ గుప్తా,చంది మహేందర్ రెడ్డి, దూషంత్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధి కోసం అరుణమ్మ తీసుకుంటున్న ముందడుగు ప్రజల్లో విశేష స్పందనకు కారణమవుతోంది. పాలమూరు పార్లమెంటు అభివృద్ధి దిశగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు.

## మత్స్యకారుల వృత్తిని కాపాడుకుంటాం
### ఆర్కే ప్రసాద్



**ప్రజావినికిడి, (ముషీరాబాద్):**
ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగపుత్రుల వల విసిరే పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల సంక్షేమానికి కృషి చేయాలని,వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.గంగపుత్రుల కుల వృత్తి అన్యాక్రాంతం అవుతుందని,కుల వృత్తి కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలంగాణ గంగపుత్ర మహసభ అధ్యక్షుడు ఆర్కే ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు బెస్త ఉపేందర్,మెట్టు శివలను ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎన్జీవో సామాజిక కార్యకర్తగా పెద్ది శంకర్



**ప్రజావినికిడి,(హైదరాబాద్):నవంబర్ 24,**
రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెద్ది శంకర్ కు లయన్స్ క్లబ్ ఆఫ్ వనస్థలిపురం నందకిషోర్ ఆధ్వర్యంలో గంప నాగేశ్వరావు చేతుల మీదిగా ప్రతిష్టాత్మకమైన "ఉత్తమ ఎన్జీవో సామాజిక కార్యకర్త" బిరుదుతో సత్కరించబడ్డారు.
సమాజం సంక్షేమం పట్ల ఆయన చూపిన అచంచలమైన అంకితభావం నిరుపేదల అభ్యున్నతికి ఆయన చేసిన నిరంతర కృషికి గుర్తింపుగా ఆయనకు "సోషల్ ఇంపాక్ట్ అచీవర్ అవార్డు" ప్రదానం చేశారు.తన నిరంతర సేవా కార్యక్రమాలలో భాగంగా,పెద్ది శంకర్ ప్రతి ఆదివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు,చికిత్స పొందుతున్న వారి బంధువులకు మద్దతుగా ఆసుపత్రులలో ఉండే సహాయకులు సహా 300 మందికి పైగా పేదలు నిరుపేదలకు తాజాగా వండిన భోజనాన్ని అందిస్తారు.కష్ట సమయాల్లో రోజువారీ జీవనోపాధి కోసం పోరాడుతున్న చాలా మందికి ఈ గొప్ప కార్యక్రమం జీవనాధారంగా మారింది.
శంకర్ నిర్వహించే వనస్థలిపురం ఉచిత వృద్ధాశ్రమ నివాసితులు ఈ గుర్తింపును ఎంతో ఆనందంగా జరుపుకున్నారు.వృద్ధ లబ్ధిదారులు తమ హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు ఆశీర్వాదాలను వ్యక్తం చేశారు,తమ ప్రియమైన సంరక్షకుడు మరియు గైడ్ ఇంత అర్థవంతమైన గౌరవాన్ని పొందడం చూసి గర్వంగా ఉన్నారు.పెద్దిశంకర్ కరుణ,నాయకత్వం మరియు అవిశ్రాంత సేవ అనేక మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి,రెడీ టు సర్వ్ ఫౌండేషన్ లక్ష్యాన్ని బలోపేతం చేస్తూ సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపుతున్నాయి.

## పెద్ద అంబర్ పేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను
## ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి..

**మత్తు పానీయాలను అరికట్టి..అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలి.**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి.**





**ప్రజావినికిడి,(హయత్ నగర్):**హయత్ నగర్ లో పెద్ద అంబర్ పేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.హయత్ నగర్ కుంట్లూర్ రోడ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దఅంబర్ పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను సోమవారం రోజు ఉదయం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారులతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ దశరథ..సూపరెండెంట్ ఉజ్వలారెడ్డి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి..వైస్ చైర్మన్ భాస్కర చారి తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# సనత్‌నగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దా

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**హైదరాబాద్,నవంబర్24ప్రజావినికిడి** అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యానించారు. సోమవారం సనత్‌నగర్‌లోని బీకే గూడలో గల సీనియర్ సిటీజన్స్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు పైబడిన 34 మంది, 70 సంవత్సరాలు పైబడిన 32 మంది సీనియర్ సిటీజన్స్‌ను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. తమ వయసు సైతం లెక్క పెట్టకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా సీనియర్ సిటీజన్స్ నిలుస్తున్నారని ప్రశంసించారు. 2014లో తాను సనత్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత సీనియర్ సిటిజన్ కౌన్సిల్ సౌకర్యార్థం ఓ కార్యాలయం నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఉండాల్సిన సమయంలో సమాజానికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ఒక కమిటీగా ఏర్పడి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ చేపట్టే కార్యక్రమాలకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నానని, ఇక ముందు కూడా కొనసాగిస్తానని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు . నత్‌నగర్ నియోజకవర్గంలో 2014 తర్వాతనే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపెట్టామని చెప్పుకొచ్చారు. ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రిగా పనిచేసిన మర్రి చెన్నారెడ్డి హయాంలో కూడా సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువగా అభివృద్ధి పనులు జరగలేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, మాజీ అధ్యక్షులు పార్థసారధి, మానిక్ రావ్ పాటిల్, సభ్యులు అనంతరెడ్డి, కృష్ణ దేవ్‌గౌడ్, సాయి, నాయకులు కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌రిజిస్ట్రార్‌కార్యాలయాలు..

# అవినీతికి నిలయాలు..

## అక్కడంతా డాక్యుమెంట్ రైటర్లదే హవా...

- రిజిస్ట్రేషన్ కార్యాలయాల సమీపంలో అనధికారికంగా ఆఫీసులను ఏర్పాటు..
- అధికారులు డాక్యుమెంట్ రైటర్లు ఏకమై అక్రమ వసూళ్ల దందాలు..
- కొనుగోలు, అమ్మకందారులను నిలువునా మోసం చేస్తున్న వైనం..
- అక్రమ నిర్మాణాలకు రిజిస్ట్రేషన్లు చేస్తూ కోట్లు కొల్లగొడుతున్న ఎస్ఆర్వోలు..
- ఎస్ఆర్ఓ ల అవినీతి బయటపడ్డ పట్టించుకోని విజిలెన్స్, ప్రభుత్వం..
- డాక్యుమెంట్లను రెడీ చేయాల్సిన రైటర్లు సబ్‌రిజిస్ట్రార్ సిబ్బందికి అదనపు ఆదాయ వనరులు..
- లంచాలు ఇవ్వకుంటే రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో ఫైళ్లు ముందుకు కదలవు..
- అధికారులు కొర్రీలు పెడుతూ తిప్పించుకుంటారు..
- కొందరు రిజిస్ట్రార్లే ప్రైవేటు ఏజెంట్లను నియమించుకుంటున్నట్లు ఆరోపణలు..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లు లేనిదే ఒక్క పని కావడం లేదు.వారి ఆధ్వర్యంలో మామూళ్ల పర్వం యథేచ్ఛగా సాగుతోంది.రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అవినీతి మరక అంటకుండా వారి జేబుల్లోకి డబ్బులు దర్జాగా చేరుతున్నాయి. వారధులుగా డాక్యుమెంట్ రైటర్లు అనధికార విధులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోకి డాక్యుమెంట్ రైటర్లను ఎట్టి పరిస్థితులలో అనుమతించకూడదు. కానీ,అక్కడ ప్రతి పనీ వారి ద్వారానే జరుగుతోంది.లేకుంటే ఒక పని కూడా జరగదు ఎందుకంటే అదంతా మామూళ్ల మాయ.

### వసూలైన మొత్తం రోజంతా రైటర్ల దగ్గరే సాయంత్రానికి ఎస్ఆర్ఓ లకు అందజేత

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకునే పార్టీలు (అమ్మకం, కొనుగోలుదారులు) చలానా రూపంలో నిర్ణీత మొత్తం చెల్లించాలి.రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక సంబంధిత డాక్యుమెంట్లు కొనుగోలుదారుల చేతికి రావాలి. ప్రభుత్వ నిబంధనలు ఇలా ఉన్నా పార్టీలు నేరుగా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లకుండా అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న డాక్యుమెంట్ రైటర్లు ఆఫీసులనే ఆశ్రయిస్తున్నారు. సంబంధిత ఆస్తి విలువ ఆధారంగా పర్సంటేజీ రూపంలో రైటర్లు వారి నుంచి వసూలు చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పేరుతో స్టాంప్ డ్యూటీ చెల్లించే మొత్తంలో ఒక శాతం మామూళ్ల రూపంలో క్రయ,విక్రయదారుల నుండి వసూలు చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్ చెప్పినట్టు చేస్తే పని సాఫీగా సాగిపోతుంది. లేకుంటే కార్యాలయ సిబ్బంది సవాలక్ష కొర్రీలు పెడతారు. దీనిని దృష్టిలో పెట్టుకొని క్రయ, విక్రయదారులు వారు అడిగినంత ఇచ్చుకొని పని పూర్తి చేయించుకుంటున్నారు.వసూలైన మొత్తం రోజంతా రైటర్ల దగ్గరే ఉంచుకుని సాయంత్రానికి సిబ్బందికి అందజేస్తున్న విషయం బహిరంగ రహస్యమే. దానితో ఒక్కొక్క ఎస్ఆర్ఓ రోజుకు రెండు లక్షల పైనే అక్రమ సంపాదన అర్జిస్తూన్నారు. మేడ్చల్ పట్టణం పురపాలక సంఘం కావడం,నిజామాబాద్ కు వెళ్లే జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భూముల్లో అధిక ధరలు పలుకుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లోని డాక్యుమెంట్ రైటర్లకు ఆదాయం 'మూడు పువ్వులు..ఆరు కాయలు'గా సాగిపోతోంది.

### డాక్యుమెంట్ రైటర్లకు ఆదాయం మూడు పువ్వులు..ఆరు కాయలు..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఎన్నో ఏళ్లుగా తిష్టవేసిన డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్లలో చక్రం తిప్పుతున్నారు.వారికి ఎలాంటి లైసెన్సు లేవు.ఎలాంటి నియంత్రణ లేదు. డాక్యుమెంట్ రైటర్లు తయారు చేసి ఇచ్చిన డాక్యుమెంట్లనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది అంగీకరిస్తున్నారు. రైటర్లు తయారు చేసే ఒక్కో డాక్యుమెంట్ కు రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఎస్ఆర్ఓ కు ఇవ్వాలంటూ అదనంగా 10వేల పైనే వసూలు దండ సాగుతోంది. డాక్యుమెంట్ రైటర్లందరూ సిండికేట్ గా ఒకటే రేటును నిర్ణయించుకుని వసూలు చేస్తున్నారు. రైటర్ల వ్యవస్థ అనధికారం కావడంతో వసూలు చేసే చార్జీలపై నియంత్రణ లేదు. రైటర్లు కొత్తగా డాక్యుమెంట్ తయారు చేసేదేమీ లేదు. కంప్యూటర్లలో పొందుపరిచి ఉన్న డాటానే మార్చి పావుగంటలో డాక్యుమెంట్ తయారు చేసి భారీగా చార్జీలు వసూలు చేస్తున్నారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఎవైనా సమస్యలుంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బందికి కాసుల పండుగే. ఇలాంటి వాటికి రూ.50వేల నుంచి లక్షలలో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.పలు సందర్భాలలో డాక్యుమెంట్లు సరిగా ఉన్నా ఏదో సమస్య సృష్టించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పెండింగ్ లో పెడుతున్నారు. డబ్బు ముడితే కానీ అవి కదలవు.ఈ డబ్బును కూడా డాక్యుమెంట్ రైటరే వసూలు చేసి కార్యాలయ సిబ్బందికి అందజేస్తున్నట్లు సమాచారం.

### గ్రేటర్ హైదరాబాద్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారుల తనిఖీలు..

ప్రతి రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు చేసిన అవి నామమాత్రంగానే పనిచేస్తున్నాయి. ఏసీబీ అధికారులకు కూడా ప్రభుత్వ సిబ్బంది అధికారులు అసలు భయపడడం లేదు,అంటే పరిస్థితి ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు.సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై వచ్చిన ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులను తనిఖీ చేశారు.అదే సమయంలో కార్యాలయంలో ఉన్న పదిమంది డాక్యుమెంట్ రైటర్లను అవినీతి నిరోధక శాఖ అధికారులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు డీఎస్పీ తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసుకునే వారు, చేసేవారు మాత్రమే ఉండాల్సిన కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లు, ఏజెంట్లు ఉండడంతో వారిని విచారించి తనిఖీ చేయగా వారి వద్ద రిజిస్ట్రేషన్ చేసే డాక్యుమెంట్లు మాత్రమే ఉన్నాయని, వారి వద్ద ఎలాంటి డబ్బులు దొరకలేదని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ పేర్కొన్నారు.

# మందకృష్ణ మాదిగతో "జర్నలిస్ట్ కేపీ"

## షాద్ నగర్ మైనార్టీ నేత అబ్దుల్ రబ్ జామి ఆత్మీయ పలకరింపు..

### జమ్రుద్ ఖాన్, జాంగారి రవి తదితరులతో మాట ముచ్చట..









ప్రజావినికిడి,(షాద్ నగర్):అది1990వ దశకం..ఆనాడు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక ఒరవడిని సృష్టించుకున్న మందకృష్ణ మాదిగకు షాద్ నగర్ ప్రాంతంతో విడదీయరాన్ని అనుబంధం ఉండేది. 1994 సంవత్సరంలో స్థానిక మైనార్టీ నేత అబ్దుల్ రబ్ జామి వద్దకు తరచూ వస్తూ రాజకీయంగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తూ మందకృష్ణ హల్చల్ చేసేవారు.అప్పట్లో మందకృష్ణ మాదిగ వార్తలను ప్రధానంగా కవర్ చేస్తూ జర్నలిస్ట్ కేపీ తదితరులు చాలా సాన్నిహితంగా ఉండేవారు. సోమవారం షాద్ నగర్ పర్యటనలో భాగంగా మందకృష్ణ మాదిగ ఈ ప్రాంతానికి రావడంతో పాత పరిచయాలు గుర్తు చేసుకుని ఫోన్ చేసి మరి జర్నలిస్ట్ కేపీ, అబ్దుల్ రబ్ జామినీ ఎంతో ప్రేమగా ఆప్యాయతగా పలకరించారు.షాద్ నగర్ క్రిస్టియన్ కాలనీలో గల ఎమ్మార్పీఎస్ స్థానిక నాయకుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగ ఇంట్లో కాసేపు ఉంటాను కలుద్దాం రండి అంటూ ఫోన్ రాగానే జర్నలిస్ట్ కేపీ, అబ్దుల్ రబ్జామీ,స్థానిక కాంగ్రెస్ మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్ తదితరులు నరసింహ మాదిగ ఇంట్లో సరదాగా కాసేపు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఆనాటి మీడియా సమావేశాలు అప్పటి రాజకీయ పరిస్థితులు ఆనాటి స్నేహబంధం గురించి మందకృష్ణ మాదిగ ప్రత్యేకంగా గుర్తు చేస్తూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం విశేషం.అందరూ సమాజంలో బాగా ఉండాలని రాజకీయంగా ఆర్థికంగా ఉపాధిపరంగా మెరుగా రాణించాలని మందకృష్ణ మాదిగ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీ అబ్దుల్ రబ్జామీ లు మాట్లాడుతూ రాజకీయంగా ఎంతో ఉన్నది సాధించి దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుని ఈనాడు మాదిగ జాతికి దిక్సూచిగా నిలిచిన చిరకాల నేస్తం మందకృష్ణ మాదిగ పద్మశ్రీగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ స్నేహాన్ని ఇలాగే కొనసాగిస్తూ ఎల్లప్పుడూ కలిసి ఉండాలని మందకృష్ణ మాదిగ కోరారు. తప్పకుండా సమయం వచ్చినప్పుడు కలుస్తూనే ఉండాలని సూచించారు.కాసేపు సరదాగా అన్ని విషయాలు మాట్లాడారు.

## కేకే కృష్ణను ఆప్యాయంగా పలకరించిన మంద కృష్ణ మాదిగ..

### కేకే కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన మందకృష్ణ..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కృష్ణ ఎలా ఉన్నావ్.. అంటూ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కేకే కృష్ణను ఆప్యాయంగా పలకరించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పర్యటన సందర్భంగా మందకృష్ణ మాదిగ వస్తున్న క్రమంలో ఇటీవల శంషాబాద్ లో నూతన గృహాన్ని నిర్మించిన కేకే కృష్ణకు ఫోన్ చేసి ఎలా ఉన్నావని క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కేకే కృష్ణ ఖచ్చితంగా తన ఇంటిని సందర్శించాలని అతిథ్యం స్వీకరించాలని చెప్పగానే మందకృష్ణ మాదిగ శంషాబాద్ లో కేకే కృష్ణ ఇంటికి వచ్చారు. ఆయనతోపాటు రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు స్థానిక నాయకుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగతో కలిసి కేకే కృష్ణ ఇంటికి చేరుకున్నారు.కేకే కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు సరదాగా గడిపారు.కేకే కృష్ణ కుటుంబసభ్యులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.టికెట్ కృష్ణ రాజకీయంగా మరింత ఉన్నత సాధించాలని ఆయనను ప్రత్యేకంగా ఆశీర్వదించారు.తమ జాతి బిడ్డలు రాజకీయ రంగంలో మెరుగ్గా రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

## వైదేహి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి..

### కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
సోమవారం రోజు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్ జిహెచ్ఎంసి క్యాంపు కార్యాలయంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి కాలనీలో పార్కుల అభివృద్ధి,ప్రహరి గోడలకు రంగులు,సంక్షేమ సంఘం భవనముకు మరమ్మతులు,పలు రోడ్లు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకోవాలని జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.సహనకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే ఒకటి ఒకటిగా కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.



# రహదారిపై భారీ అక్రమ నిర్మాణం..

◆నోటీసులు కూడా ఇవ్వని కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు..

◆ప్రజా ప్రతినిధుల పేరుతో భారీ వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు..

◆జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోని జోనల్ కమిషనర్..

◆అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా.? అంతా సెటిల్మెంట్ లేనా.?

◆రాజకీయ నాయకుల పేరు చెప్పి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులు..



**ప్రజావినికిడి,(నాచారం):** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. అధికారుల బాధ్యతారాహిత్యానికి సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ షెడ్లు,అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయని స్థానికులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నోటీసులు జారీ చేసి బిల్డింగ్ కూల్చివేతలు,సీజ్ చేయకుండా కాలక్షేపం చేయడం వెనుక లంచాలే కారణమా అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. పత్రికలో కథనాలు వచ్చిన స్పందించకపోవడంపై అధికారులు పూర్తి బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని జిహెచ్ఎంసి కి రావలసిన ఆదాయం వాళ్ల జేబుల్లోకి తీసుకొని జిహెచ్ఎంసిని నష్టలపాలు చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలో నరసింహ నగర్ (విఎన్ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా) రహదారిపై పక్కింటి నెంబర్ 200, భారీ అక్రమ నిర్మాణం, అక్రమ సెల్లార్ అక్రమ అంతస్తులతో నిర్మాణం జరుగుతుంటే చర్యలు తీసుకోవలసిన మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకుల వత్తుళ్లు వస్తున్నాయని చెప్పడం విస్మయాన్ని కలిగిస్తోంది. అక్రమాలకు రాజకీయ నాయకుల అండ ఉంటే అధికారులు చర్యలు తీసుకోరా.? మరి ప్రభుత్వ నిబంధనలు ఎందుకో అధికారులే చెప్పాలి. అధికారుల అవినీతి దాహానికి కాప్రా సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి సెక్షన్ ఆఫీసర్ లేకపోవడంతో ఇంచార్జ్ సెక్షన్ ఆఫీసర్ తూతూ మంత్రంగా విధులు నిర్వహించడం జరుగుతోందని దానికి తోడు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ అస్సలు పట్టింపులేని అధికారిగా వ్యవహరించడంతో నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

# సీతాఫలమండి డివిజన్ లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..

నకిలీ పత్రాలతో ఎండోమెంట్ భూమి స్వాహా..

టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారో..

దేవదాయ శాఖ భూమిలో నిర్మాణం చేపడుతున్న అధికారులు కన్నెత్తి చూడరా.?

స్థానికులు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోరా.?

రాజకీయ నాయకుల అండదండలే టౌన్ ప్లానింగ్ అధికారులకు శ్రీరామరక్షణ..

**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):** సీతాఫలమండి డివిజన్ లో దేవాదాయ శాఖకు సంబంధించిన ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నకిలీ పత్రాలు ఇస్తే మనమతులు ఇస్తారా వాటిని పూర్తిస్థాయిలో రెవెన్యూ,దేవాదాయ శాఖ అధికారుల తో పరిశీలించి అనుమతులు ఇవ్వరా అంటూ స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారులకు లంచాలు ఇస్తే నకిలీ పేపర్లు ఇస్తే అనుమతులు ఇవ్వడం సర్వసాధారంగా మారిందని

హైదరాబాద్ నడి ఒడ్డులో సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రధాన రహదారిపై ఉన్న మైసమ్మ దేవాలయం సంబంధించిన దేవాదాయ శాఖ భూమి సర్వే నంబర్ 29 లో నకిలీ పత్రాలు సమర్పించి అక్రమ మార్గంలో అనుమతులు పొందారని ఇందులో టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు అందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు



చేసిన పట్టించుకోవడం లేదని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా ఉన్న వృద్ధులు ఇది కచ్చితంగా ప్రభుత్వ స్థలమేనని దీనిపై పూర్తిస్థాయిలో రెవిన్యూ దేవాదాయ శాఖ మున్సిపల్ శాఖ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి అక్రమంగా అనుమతులు పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నాను. రాజకీయ నాయకుల అండదండలతో మున్సిపల్ శాఖ అధికారులకు కావలసినది అందినచో నిర్మాణాల వైపు చూడడం లేదని, రాజకీయ నాయకుల కనుసైగల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు నడుచుకుంటున్నారని ప్రభుత్వ జీతాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ తమ జేబులని నింపుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దేవాదాయ శాఖ,మున్సిపల్ శాఖ అధికారులు తక్షణమే ఈ నిర్మాణం పై విచారణ చేపట్టి టౌన్ ప్లానింగ్ అధికారుల పై నిర్మాణం చేపట్టే వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ భూములను రక్షించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# అక్కడ సీజ్.. ఇక్కడ లూజ్..!

టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై అనేక అనుమానాలు..! సర్కిల్ -3 లో అక్రమ షెడ్డు నిర్మాణం సీజ్..

సర్కిల్ -4 లో వైన్స్ ఏర్పాటు కోసం దర్జాగా కొనసాగుతున్న అక్రమ షెడ్డు నిర్మాణం..చోద్యం చూస్తున్న సర్కిల్ -4 టౌన్ ప్లానింగ్ అధికారులు..







**ప్రజావినికిడి, (ఎల్బీనగర్):** బల్దియా ఎల్బీనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. ఇటీవల మన్సురాబాద్ డివిజన్ పరిధిలో ఓ అక్రమ షెడ్డు పై రాజకీయ దుమారం తలెత్తడంతో మేల్కొన్న హయత్ నగర్ సర్కిల్ -3 టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ షెడ్డును సీజ్ చేశారు. మరి ఎల్బీనగర్ సర్కిల్ -4 పరిధిలోని కర్మన్ ఘాట్ మాధవరం అపార్ట్మెంట్ సమీపంలో వైన్స్ కోసం జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చూసి చూడనట్లు వదిలేస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్కో సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్కోలా.. వ్యవహరించడంపై జోరుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని సర్కిళ్లలో ఒకే నిబంధనలు వర్తిస్తాయి..కానీ ఎల్బీనగర్ సర్కిల్ - 4 టౌన్ ప్లానింగ్ అధికారులు వైన్స్ ఏర్పాటు కోసం చేస్తున్న భారీ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోకపోవడం వెనక ముడుపుల వ్యవహారం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### అక్కడ అలా.. ఇక్కడ ఇలా..?

ఎవరికైనా.. నిబంధనలు ఒకేలా వర్తిస్తాయి. ఒక్కో సర్కిల్లో ఒక్కో నిబంధన అంటూ ఉండదు. కానీ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు దున్నపోతు మీద వాన చినుకు అన్న చందంగా తయారైందనే చర్చ జరుగుతుంది. ఇటీవల ఒక అక్రమ షెడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు చోద్యం చూసిన టౌన్ ప్లానింగ్ అధికారులు రాజకీయ దుమారం తలెత్తడంతో ఆగమేఘాల మీద పూర్తయిన ఆక్రమ షెడ్డును సీజే చేశారు. మరి ఎల్బీనగర్ సర్కిల్ - 4 కర్మన్ ఘాట్ లోని మాధవరం అపార్ట్మెంట్స్ వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని ఎందుకు ఉపేక్షిస్తున్నారు..దీని వెనక టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి స్పష్టంగా అర్థమవుతుందని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ ఏర్పాటు కోసం జరుగుతున్న అక్రమ షెడ్డు నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## నాగోల్ కార్పొరేటర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు పలు సమస్యలపై వినతి పత్రం అందజేత..



**ప్రజావినికిడి,(నాగోల్):** సోమవారంరోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీ, హిమాపురి కాలనీ, ద్వారకా నగర్,డి పి నగర్,సౌత్ ఎండ్ పార్క్ పరిసర ప్రాంతాల్లో వేలాదిమంది కుటుంబాలను ప్రభావితం చేస్తూ, నెలకొన్న ప్రజారోగ్యం మరియు పర్యావరణ అత్యవసర పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ కాలనీవాసులతో కలిసి ఎల్బీనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఐఏఎస్ ని కలిసి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ప్రస్తుతం రసాయనికంగా కలుషితమైన చెరువు నీటిని నేరుగా నాళాల్లోకి పంపించడం వల్ల తీవ్ర ప్రమాదం ఏర్పడిందని,మురుగు నీరు పారిశ్రామిక వ్యర్థ జలాలు వర్షపు నీటి ప్రవాహాల్లోకి చేరకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. కాలనీలకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి పెండింగ్లో ఉన్న బాక్స్-డ్రైన్ డెవలప్మెంట్ ఎస్ టి పి పనులను వెంటనే వేగవంతం చేయాలని,అలాగే ఈ సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు సంబంధిత శాఖలు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఏడు కాలనీలు తీవ్రంగా ప్రభావితమవుతున్న ఈ డ్రైనేజీ రసాయన కాలుష్యాన్ని అరికట్టడానికి అత్యవసర చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

హైదరాబాద్,**నవంబర్ 24ప్రజావినికిడి** ఐబొమ్మ రవి పోలీస్ కస్టడీ ముగిసింది. 5 రోజుల కస్టడీలో సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సమాచారం రాబట్టారు. రవి వెబ్ సైట్, డొమైన్ నెట్ వర్క్, ఐపీ మాస్క్లతో పాటు అన్నింటిపై పోలీసులు ఆరా తీశారు. 20 కోట్ల రూపాయల లావాదేవీలపై బ్యాంకు అధికారుల సహకారంతో బదిలీ వివరాలు తెప్పించుకుని మరీ పోలీసులు రవిని ప్రశ్నించారు. రవి స్నేహితులు, చె÷–లలెలు చంద్రిక వ్యవహారంపై వివరాలు సేకరించారు. రవి, అతడి స్నేహితుడు కలిసి టెక్నికల్ ఆపరేషన్స్, డేటా హైడింగ్, సర్వర్ యాక్సెస్, వీపీఎన్, ఐపీ మాస్కింగ్ వంటి అంశాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. రవికి, రవి స్నేహితుడు నిఖిల్కి మధ్య భారీగా డబ్బుల బదిలీలు జరిగినట్లు తేలింది. క్రిప÷–టో ద్వారా అమౌంట్ బదిలీ చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. 1లీశిటబి యాప్ మాత్రమే కాకుండా ఇతర యాప్ల ద్వారా కూడా డబ్బులు సంపాదించినట్లు తేలింది. పోలీసుల ప్రశ్నలకు 'నేను ఒక్కడినే అన్ని చేశాను. నా వెనుక ఎవరూ లేరు'అని రవి చెప్పినట్లు సమాచారం. రవి కస్టడీకి సంబంధించి మంగళవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ సమావేశం నిర్వహించనున్నారు. ఐబొమ్మ రవిపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో 5 కేసులు నమోదు అయ్యాయి. మిగతా కేసుల్లో సైబర్ క్రైమ్ పోలీసులు పిట్ వారెంట్ దాఖలు చేశారు. పలువురు నిర్మాతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరపనున్నారు. పిట్ వారెంట్ ద్వారా మరోసారి విచారణకు సిద్ధమవుతున్నారు.

# వివాహేతర సంబంధంలో చిన్నారి హత్య

## తల్లికి, సహకరించిన వ్యక్తికి యావజ్జీవ కారాగారం

## వరంగల్ కోర్టు సంచలన తీర్పు



వరంగల్,**నవంబర్ 24ప్రజావినికిడి** వివాహేతర సంబంధించన కేసులో వరంగల్ కోర్టు సంచలన శిక్ష విధించింది. ఈ కేసులో ఇద్దరికి జీవిత ఖైదు విధించారు. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని మూడేళ్ల కూతురిని అతి కర్కశంగా హతమార్చిన తల్లికి, ఆమెకు సహకరించిన మరో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయస్థాన న్యాయమూర్తి వి.బి.నిర్మలాగీతాంబ సోమవారం తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. హైదరాబాద్ చార్మినార్ ప్రాంతంలో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న సయ్యద్ యూసఫ్‌కి భార్య, ఇద్దరు పిల్లలు. వారిని పట్టించుకోకపోవడంతో పిల్లలను తీసుకొని భార్య యూసఫ్‌ను వదిలి పెట్టి వెళ్లింది. అదే ప్రాంతంలో సయ్యద్ హజీరా బేగం తన భర్త ఇంతియాజ్ అలీ, మూడేళ్ల కూతురు ఫాతిమా సబాతో నివసిస్తున్నారు. యూసఫ్‌కు, హజీరా బేగం మధ్య పరిచయం పెరిగి వివాహేతర సంబంధం ఏర్పడింది. హైదరాబాద్‌లో ఉండటం క్షేమం కాదని భావించి వీరిద్దరూ చిన్నారి ఫాతిమా సబాతో కలిసి వరంగల్‌లోని రంగశాయిపేటకు వచ్చారు. పాతసామాను వ్యాపారి మహ్మద్ ఖాసిం వద్ద పనికి కుదిరారు. అదే వ్యాపార ప్రాంగణంలో ఒక గదిలో జీవిస్తున్నారు. కొన్నాళ్ల తరువాత వివాహం చేసుకోవాలని హజీరా బేగం యూసుఫ్‌ను కోరింది. చిన్నారిని అడ్డు తొలగిస్తేనే వివాహం చేసుకుంటా ననడంతో ఆమె అంగీకరించింది. దీంతో యూసఫ్ 2022 ఏప్రిల్ 23న నిద్రిస్తున్న చిన్నారి రెండు చేతులను గట్టిగా పట్టుకొని గిరాగిరా తిప్పి నేలకు కొట్టాడు. ఆ వెంటనే కన్నతల్లి ఆ చిన్నారి నోరుమూసి గొంతు నులిమేసి హత్య చేసింది. ఈ విషయంపై పాత సామాన్ల వ్యాపారి ఖాసిం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్స్‌కాలనీ పోలీసులు హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. కేసు విచారణలో నేరం రుజువు కావటంతో న్యాయస్థానం నిందితులిద్దరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.




# మంత్రి శ్రీధర్ బాబు ని కలిసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

### కొత్తపేట టిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో పోలీస్ స్టేషన్ భవనం..పార్క్..

### విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం కేటాయించిన భూములను యధాతథంగా కొనసాగించాలి..

### జిహెచ్ఎంసి రివైజ్డ్ ఆస్తి పన్నుల పేరుతో జరుగుతున్న అవకతవకలను అరికట్టి,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి...





**ప్రజావినికిడి,(కొత్తపేట):**
ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి సచివాలయంలో రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,గత తెలంగాణ ప్రభుత్వ హయాంలో గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించి అనంతరం,అట్టి ప్రభుత్వ స్థలంలో టిమ్స్ పేరిట 28 అంతస్తుల మల్టీస్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భూమిపూజ చేసినట్లు గుర్తుచేశారు. హాస్పిటల్ నిర్మాణానికి అనుసంధానంగా, తాను తీసుకున్న చొరవతో సమీపంలోని వెయ్యి చదరపు గజాల స్థలంలో పోలీస్ స్టేషన్ కోసం కేటాయించాలని కోరగా,అప్పటి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆమోదం తెలిపిందని తెలిపారు. అదేవిధంగా హాస్పిటల్‌కు అనుసంధానంగా పోలీస్ స్టేషన్ భవనం, పార్క్,విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం కూడా స్థలం కేటాయించబడిందని, నిర్మాణ పనులు ప్రారంభమైనట్టు గుర్తు చేశారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం,28 అంతస్తుల ప్రణాళికను 14 అంతస్తులకు పరిమితం చేయడంతో పాటు,పోలీస్ స్టేషన్, పార్క్,విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం కేటాయించిన స్థలాలను ఇవ్వలేమని తెలపడంతో, భవిష్యత్‌లో నీటి, విద్యుత్ తదితర సమస్యలు రాకుండా ఉండాలంటే,
ఆ స్థలాల్లోనే యథాతథంగా నిర్మాణాలు చేపట్టడం అత్యవసరమని మంత్రి ని కోరినట్టు వివరించారు.
అలాగే జిహెచ్ఎంసి ఆస్తి పన్ను వసూళ్లలో జరుగుతున్న అవకతవకలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.కొన్ని చోట్ల క్షేత్ర స్థాయి సిబ్బంది అలాగే పన్ను తనిఖీదారులు, నిబంధనలకు విరుద్ధంగా గత మూడు సంవత్సరాల బకాయిలను వసూలు చేయడమే కాకుండా, అదనంగా రెండు సంవత్సరాల బకాయిలను నగదు రూపంలో డిమాండ్ చేస్తున్నారని,దీంతో అవినీతి అవకాశాలు పెరగడంతో పాటు సాధారణ కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిఐఎస్ ఆధారిత పన్ను స్లాబ్ వర్గీకరణ లోపాల వల్ల అనేక మంది నివాసితులకు తప్పు, అధిక పన్ను నోటీసులు జారీ చేయడం వంటి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయని,వాటిని పరిశీలించి వెంటనే ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ట్రంక్ లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**సోమవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ నందు జరుగుతున్న ట్రంక్ లైన్ పనులను నాయకులచే కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు గత వారం రోజుల క్రితం తాము ఎదుర్కొంటున్న సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి అట్టి ప్రదేశం నందు పర్యటించి అధికారులను అప్రమత్తం చేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో పనులు వెంటనే ప్రారంభించారు. సోమవారం రోజు సుధీర్ రెడ్డి అక్కడ పర్యటించడం జరిగింది.వారు మాట్లాడుతూ,గతంలో పద్మావతి కాలనీ నందు కుంగిన డ్రైన్స్ నందు మరమ్మతులు చేస్తున్న పక్కన ఉన్న చెరువులోని నీరు ఇట్టి డ్రైన్స్ లోకి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది అని అన్నారు.అలాగే ఇట్టి డ్రైన్ నీరు పక్కన ఉన్న బాతుల చెరువు,కుమ్మరికుంట చెరువులోకి వెళ్ళడం వల్ల చెరువులు మురికికుంటాలుగా మారిన నేపథ్యంలో ట్రంక్ లైన్ పనులు ప్రారంభం చేసి చెరువులోకి డ్రైన్ నీరు కలవకుండా పక్కనే బాక్స్ డ్రైన్స్ లోకి మళ్లించడం జరిగింది అని తెలిపారు.ప్రస్తుతానికి చెరువులోకి డ్రైన్స్ నీరు కలవకుండా చేయడం జరిగిందని అన్నారు.అలాగే చెరువులో పేరుకుపోయిన సీల్ట్ తొలగించి,అనంతరం గుర్రపుడెక్క ఆకు కూడా తొలగించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే చెరువు కట్ట మీద నూతన రోడ్డు నిర్మాణ పనులు కూడా అతి త్వరలో ప్రారంభం కావడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,భాస్కర్ సాగర్,గుడాల మల్లేశ్,రాకేశ్,మధు,సాయిపలువురు కాలనీ వాసులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వకూడదు..

## కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(హయత్ నగర్):**హయత్ నగర్ డివిజన్‌లోని సీతారాంపురం కాలనీలో, కాలనీవాసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కొందరు వ్యక్తులు సెల్ టవర్ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు కార్పొరేటర్ కు ఫిర్యాదు చేయడంతో,మార్నింగ్ వాక్ లో భాగంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ సందర్శించి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,కాలనీవాసుల నుండి ఎన్‌ఓసి లేకుండా నిర్మిస్తున్న లేకుండా,సెల్ టవర్ అనుమతులు వెంటనే రాదు చైయాలని, జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం చేపట్టడం సరైంది కాదని,ప్రజల ఆరోగ్య భద్రత,వారి అభ్యంతరాలు,కాలనీ శాంతి భద్రతలను పరిగణనలోకి తీసుకొని అవసరమైన చర్యలు తీసుకుంటామని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయడానికి కృషి చేస్తామని కాలనీవాసుల అభిప్రాయమే మా ప్రాధాన్యం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్,కమిటీ సభ్యులు భాస్కర్, రమణ శర్మ,కుమార్, గిరి,శ్రీనివాసులు,కిరణ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 29న దీక్షాదివస్‌ను విజయవంతం

### జిల్లా ముఖ్యనేతలతో సన్నాహక సమావేశం -బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిలుపు



సూర్యాపేట,**నవంబర్ 24ప్రజావినికిడి** ఈనెల 29న నిర్వహించనున్న దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్యనేతలతో సన్నాహక సమావేశ నిర్వహించిన అనంతరం జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో.. అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరి పోసిందని గుర్తుచేశారు. రాష్ట్ర ఏర్పాటు సాధనలో ఆరోజే కీలకమని పేర్కొన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్ర మెడలు వంచిందని జగదీశ్ రెడ్డి అన్నారు. ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఉద్యమం ఉవ్వెత్తున లేచి.. అన్ని రంగాలు ఐక్యతతో కలిసి వచ్చినాయన్నారు. అందుకే ఆరోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి దీక్షదివాస్‌కు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. రాష్టానికే ఆదర్శంగా సూర్యాపేటలో దీక్షదివాస్ ను నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు..కేవలం డబ్బు సంపాదనే రేవంత్ లక్ష్యమని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. అందుకే పెద్ద ఎత్తున భూ కుంభకోణాలకు పాల్పడుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందని తెలిపారు. ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కు కేటాయించిన భూముల్లో ప్రభుత్వ మోసం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కోకాపేటలో ఎకరం 100 నుంచి 170 కోట్లు వేలంలో విక్రయించినట్లు చెబుతున్న ప్రభుత్వం.. ఇప్పుడు అదే ప్రాంతంలో అతి తక్కువ ధరకు విక్రయించడంలో అర్థమేంటి అని ప్రశ్నించారు. ప్రజాధనం దోచుకోవడం పైనే రేవంత్ సర్కార్ దృష్టి పెట్టిందని జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ భూముల కుంభకోణంపై వచ్చే ప్రభుత్వంలో విచారణ తప్పదని హెచ్చరించారు. ప్రజల ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న వారు ఎవరైనా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. భూ కుంభకోణంలో సహకరించిన వాళ్లంతా జైలుకు వెళ్లక తప్పదని వార్నింగ్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో చాలా గోల్ మాల్ జరుగుతుందని జగదీశ్ రెడ్డి అన్నారు. ఐకేపీ సెంటర్లలో సరిగ్గా ధాన్యం కొనడం లేదని తెలిపారు. మ్యాచర్ వస్తలేదని రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. దళారుల చేతుల్లో రైతులు తీవ్రంగా మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లీ 2014 ముందున్న సమస్యలే తలెత్తుతున్నాయని అన్నారు. బీసీలను పెద్ద ఎత్తున మోసం చేసిన పార్టీ కూడా కాంగ్రెస్సే అని జగదీశ్ రెడ్డి విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ హామీ ఇచ్చి విస్మరించిందని అన్నారు. తెలిసే మోసం చేసి.. తప్పించుకునేందుకు సాకులు వెతుకుతుందని అన్నారు. కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిన చందంగా ఉంది బీసీల పరిస్థితి అని విమర్శించారు. ఃఅ రిజర్వేషన్లు పెంచుతామని ఉన్న రిజర్వేషన్లు పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. అందుకు అనేక చోట్ల ఃఅ లకు జీరో రిజర్వేషన్లు రావడమే నిదర్శనమని అన్నారు. బీసీల కోసం బీఆర్ఎస్ ఉద్యమిస్తదని జగదీశ్ రెడ్డి అన్నారు. బీసీలతో పాటు అన్ని రంగాల ప్రజల్లో కాంగ్రెస్ పై వ్యతిరేకత పెరిగిందని తెలిపారు. కేసీఆర్ ని వదులుకున్నామన్న భావన అందరిలో కలుగుతుందని అన్నారు. స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ విజయకేతనం తప్పదని స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఎస్సీల ఎదుగుదలకు అడ్డంకిగా క్రిమీలేయర్ !

**నవంబర్ 24,జర్నలిస్ట్ జర్నీ న్యూస్:**
ఎస్సీలలో క్రిమీలేయర్ విధానం అమలు చేయాలని ఇటీవల పదవీ విరమణ పొందేముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చేసిన సూచన సమాజానికి ఓ హెచ్చరిక లాంటిది. రాజకీయ పార్టీలు దీనిపై చర్చించాలి. పార్లమెంట్ దీనిపై చర్చించాలి. ఎందుకంటే సామాజికంగా ఎస్సీలు అంతా అభ్యున్నతి చెందాలంటే ఇది అత్యావశ్యకం. అప్పుడే ఎస్సీలంతా ఉన్నతంగా ఎదుగుతారు. లేకుంటే రిజర్వేషన్లు ఎన్నేళ్లు పెట్టినా కొందరే తన్నుకుపోతారు. ఇది అమలు కాకపోవడం వల్ల కేవలం కొందరే రిజర్వేషన్ల లబ్దిని పొందుతున్నారు. దీంతో గత 75 ఏళ్లుగా కొందరే ఉద్యోగ, రాజకీయ లబ్ది పొందుతూ వస్తున్నారు. వారి కుటుంబాలే సమాజాంలో వెలుగొందుతున్నాయి. పదవీ విరమణ పొందిన జస్టిస్ గవాయ్ దీనిని గట్టిగా సూచించి ఉంటే బాగుండేది. కేంద్రం కూడా ఎందుకో ఈ విషయంలో పట్టించుకోవడం లేదు. నిజానికి రిజర్వేషన్లను కొంతకాలం వరకే అమలు చేయాలి. ఒక కుటుంబం రిజర్వేషన్ల పొందిన తరవాత వారు ఉన్నతస్థానం చేరుకున్నాక వారిని క్రిమీలేయర్‌గా గుర్తించి, వారిని దూరం పెట్టాలి. ఉద్యోగాల్లో అయినా రాజకీయాల్లో అయినా ఇది చేసితీరాలి. ఇది లేకపోవడం వల్ల ఒకే కుటుంబానికి చెందిన వారు వారసత్వం గా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, తెగల వారి మధ్యలో రాజ్యం ద్వారా ఈ రిజర్వేషన్ల విధానం సమానత్వం, ఏకరూప అభివృద్ధి సాధించ వలసి వుంది. ఇందుకు బదులుగా, రిజర్వేషన్లు పొందిన కొన్ని కులాలు, కుటుంబాలే మళ్లీ మళ్లీ పొందుతూ అసమానతలను, వెనకబడిన వారి మధ్య మరింత వెనకబడిన పరిస్థితులను సృష్టించాయి. రిజర్వేషన్ల అమలు విధానాల ప్రభావాలను సమీక్ష చెయ్యడంలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన అలక్ష్యం, అలసత్వాలు ఈ ఆంతరిక వ్యత్యాసాల పెరుగుదలకు ఉపకరించాయి. హోదాలు, జీతభత్యాలతో సహా, అన్ని రకాల సంపద అవకాశాలూ ప్రతి ఒక్కరికీ పంచాలని రాజ్యాంగం నిర్దేశిరచిన సంగతిని ఈ విద్యావంతులైన సంపన్నశ్రేణి మరువరాదు. సాంకేతిక అంశాలను, సమాజాన్ని గందరగోళంలోకి నెట్టే తప్పుడు వాదనలను, భయాలను, స్వార్థపూరిత దుష్ప్రచారాలను కొనసాగించవద్దు. ప్రతి కులానికీ, జాతికీ, తెగకూ రిజర్వేషన్లలో పంపిణీ న్యాయం జరగటానికి వీలుగా, ఉపవర్గీకరణ చేసి, హేతుబద్ధీకరించాలని నలభైఏళ్లపాటు దండోరా ఉద్యమం జరిగింది. వర్గీకరణ వ్యతిరేకవాదులు ఆటంకాలు కల్పించి, చివరకు ఓడిపోయారు. ఇలా జరక్కుండా, అత్యంత వెనకబడిన అణగారిన కుటుంబాలకు, సమూహాలకు ప్రాధాన్యతలతో కూడిన ప్రాతినిధ్య న్యాయం కల్పించడానికి ఇప్పుడు సంపన్న శ్రేణిలో చేరినవారు ప్రగతిశీల దృక్పథంతో క్రీమీలేయర్ అమలును స్వాగతించాలి. అగ్రకులాల వారిని విమర్శిస్తున్న వారు ఈ క్రిమీలేయర్ గురించి మాట్లాడడం లేదు. ముఖ్యంగా దళితుల్లో చైతన్యం రావాలి. వారే రిజర్వేషన్ను క్రమబద్ధీకరించే విషయంలో పోరాడాలి. అప్పుడే అస్సు రిజర్వేషన్లు పొందని వారికి న్యాయం జరగగలదు. ఉదాహరణకు ఓకుటుంబం తరాలుగా రిజర్వేషన్లను





అనుభవిస్తోంది. వారు ఉన్నత స్థానానికి ఎదిగారు. పారిశ్రామిక వేత్తులుగా రాణిస్తున్నారు. ఇలా అనేకులు ముందు ఉన్నారు. కేవలం వీరిని ఉదాహరణగా చూపడం తప్ప వీరిగురించి వేరే ఉద్దేశ్యంతో కాదు. పన్న శ్రేణి అంటే క్రీమీలేయర్ విధానం ఎస్సీలలో ప్రవేశపెట్టడం అత్యంతావశ్యకం. జస్టిస్ గవాయ్ చేసిన సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ కావాలి. ఎస్సీల్లో ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఉద్యమించినట్లుగానే క్రిమీలేయర్ కోసం కూడా దళితులే ఉద్యమించాలి. ఈ డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అత్యధికంగా లబ్దిపొందిన ఎస్సీలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఇది సరికాదు. ఎస్సీ వర్గీకరణ అనుకూల ఎస్సీ మేధావులు దీనిపై చర్చించాలి. ఈ సంపన్నశ్రేణి విధానం దగ్గరికి వచ్చేసరికి, ప్రగతి నిరోధకంగా వ్యవహరిం చడం సరికాదు. ఆధిపత్య కులాల వారి సంపదలకు ఏ విధమైన పరిమితులూ విధించనప్పుడు, తమకు మాత్రం ఈ సంపన్న శ్రేణి విధానం వర్తింపజేయాలని కోర్టులు, ప్రభుత్వాలు ఆలోచించడం అన్యాయం అని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇక్కడ ఎస్సీలది సమస్య ఆర్థిక సమస్య కాదు, సామాజిక సమస్య. రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాల్సిన తరుణంలో కొందరే అనుభవించడం సరికాదు. ఎస్సీల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు పొంది ఆర్థికంగా బాగుపడినప్పటికీ, కులపరంగా మిగతా వారు వేదనకు గురవుతున్నారు. ఇదో రకంగా ఎస్సీల్లో దొరతనానికి పరాకష్టగా చూడాలి. ఎస్సీలో కొందరు పెద్ద దొరలు తయారవుతున్నారు. రిజర్వేషన్ల ఫలాలతో ఎదిగిన ఈ వర్గాల్లో చాలామంది అభివృద్ధి చెందిన ఇతర కులాలతో అంటకాగుతూ, తమ వర్గాలను విస్మరిస్తున్నారు. ఈ కారణంగా 90శాతం మిగతా ఎస్సీల్లో ఇప్పటికీ ఆధిపత్య కులాల సంపన్నులతో పోటీపడలేకపోతున్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్దిపొందిన వారే మళ్లీ మళ్లీ అవకాశాలు అందుకుంటూ తమ వారికి అడ్డుగా మారుతున్నారు. డబ్బు సంపాదనలో ముందున్న కొందరు తమ వర్గంలోని మిగతావారిని పైకి తీసుకుని రాలేకపోతున్నారు. సంపన్నశ్రేణిని గుర్తించి సరిచేయడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం చూపగలం. అలాగే రిజర్వేషన్లు ఎల్లకాలం అనుభవించే హక్కునుంచి వీరిని దూరం చేయాల్సింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుస్తూ రిజర్వేషన్ల దగ్గరికి వచ్చినపుడు ఒక ఐఏఎస్ అధికారి సంతతిని, ఒక పేద వ్యవసాయ కూలీ సంతతిని సమానంగా చూడరాదని అన్నారు. ఇది వాస్తవం. నిజానికి రిజర్వేషన్ల నిచ్చెనలు ఎక్కిన ఎందరో మిగతా ఎస్సీల అభ్యున్నతికి పాటుపడుతున్న దాఖలాలు లేవు. అందువల్ల క్రీమిలేయర్ విధానం అమలు జరగాలి. ఒక కుటుంబానికి ఒకటి రెండుసార్లే రిజర్వేషన్లు అమలు కావాలి. అప్పుడే ఎస్సీలు సామాజికంగా ఎదుగగలరు.

# ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం

**సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి -స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు**

ముంబై,**నవంబర్ 24,జర్నలిస్ట్ జర్నీ న్యూస్:** సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళు లర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లీ శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు.ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు.



1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.

# మరోమారు కుత్సిత బుద్ధిని చాటుకున్న చైనా

**అరుణాచల్ యువతికి చైనాలో అవమానం**

**పాస్‌పోర్ట్ ఉన్నా..చెల్లదని వేధింపులు**

న్యూఢిల్లీ,**నవంబర్ 24,జర్నలిస్ట్ జర్నీ న్యూస్:** చైనా మరోమారు తన కుత్సిత బుద్ధిని చాటుకుంది. అరుణాచల్ తమదే అన్న వాదన కోసం ఏ చిన్న అవకాశం దొరికినా వదలడం లేదు. తాజాగా ఇలాంటి ఘటన కలకలం రేపింది.చైనాలో షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో భారత మహిళకు



వేధింపులు ఎదురయ్యాయి. అరుణాచల్ ప్రదేశ్ చైనాదే అంటూ తన భారత పాస్‌పోర్ట్‌ను గుర్తించేందుకు ఆ దేశ అధికారులు నిరాకరించారని ఆమె ఆరోపించారు. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈనెల 21న పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ అనే మహిళ లండన్ నుంచి జపాన్‌కు వెళ్లే విమానం ఎక్కారు. అయితే ట్రాన్సిట్ హాల్ట్ కోసం అది చైనా నగరం షాంఘైలో దిగింది. అక్కడ తన పాస్‌పోర్ట్‌ను అధికారులు తనిఖీ చేశారని ఆమె చెప్పారు. అందులో తాను పుట్టిన రాష్ట్రం పేరు అరుణాచల్ ప్రదేశ్ అని ఉందని వెల్లడించారు. అది చూసిన తర్వాత ఇమిగ్రేషన్ అధికారులు తన పాస్‌పోర్ట్ చెల్లదని ప్రకటించారని ఆమె ఆరోపించారు. వారు ఆ ఈశాన్య రాష్ట్రాన్ని చైనాలో భాగమని పట్టుబట్టారన్నారు. ఇమిగ్రేషన్ అధికారులు, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనవైపు చూసి నవ్వారని, చైనీస్ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోమని హేళన చేశారని ఆమె వాపోయారు. చెల్లుబాటు అయ్యే వీసా ఉన్నా కూడా తన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారని, జపాన్ వెళ్లే విమానం ఎక్కనివ్వలేదని మీడియాకు వెల్లడించారు. తనను ట్రాన్సిట్ ఏరియాకే పరిమితం చేశారని, మళ్లీ టికెట్లు బుక్ చేసుకోనివ్వలేదని, చివరకు ఆహారం కొనేందుకు కూడా అంగీకరించలేదన్నారు. యూకేలోని ఫ్రెండ్ ద్వారా షాంఘైలోని భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాతే తనకు సహాయం అందిందని పేర్కొన్నారు. భారత అధికారుల సహాయంతోనే తాను అక్కడి నుంచి బయట పడినట్లు చెప్పారు. అలాగే దీనిపై తాను ప్రధాని మోదీకి, ఇతర సీనియర్ అధికారులకు లేఖ రాసినట్లు చెప్పారు. ఇదంతా భారత సార్వభౌమత్వాన్ని, అరుణాచల్ ప్రదేశ్ ప్రజలను అవమానించడమేనని ఆ లేఖలో అభివర్ణించారు. ఈ పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ ప్రస్తుతం యూకేలో నివసిస్తున్నారు.ఈ వ్యవహారంపై అధికారికంగా ఎలాంటి స్పందనా రాలేదు.

--------------

# భారత్ అమ్ములపొదిలో 'నిశ్శబ్ద వేటగాడు'

**-భారత నౌకాదళంలోకి చేరిన కొత్త తరం యుద్ధ నౌక ఐఎన్ఎస్ మాహె**

**జలాంతర్గాములను వేటాడటమే దీని ప్రధాన లక్ష్యం**

**80 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మాణం**

**లోతు తక్కువ నీటిలోనూ పనిచేయగల ప్రత్యేక సామర్థ్యం**

**ఈ తరహాలో రానున్న 8 నౌకల్లో ఇది మొదటిది**

**నవంబర్ 24,జర్నలిస్ట్ జర్నీ న్యూస్:**
భారత నౌకాదళం తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన ఆయుధాన్ని చేర్చుకుంది. తీర ప్రాంతాల్లో శత్రు జలాంతర్గాములను గుర్తించి, వాటిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రూపొందించిన 'మాహె' శ్రేణిలోని తొలి యుద్ధ నౌక ఐఎన్ఎస్ మాహెను నేడు లాంఛనంగా ప్రారంభించింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో-వాటర్ క్రాఫ్ట్ (%ూూఔ-ూఔజ%) రాకతో భారత తీర రక్షణ సామర్థ్యం, జలాంతర్గాములను వేటాడే శక్తి గణనీయంగా పెరగనుంది. దీనిని దేశీయంగా నిర్మించిన సరికొత్త తరం తీరప్రాంత యుద్ధ నౌకగా నేవీ అభివర్ణించింది.
ఈ యుద్ధ నౌక నిర్మాణం 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిలువుటద్దం పడుతోంది. ఇందులో 80 శాతానికి పైగా స్వదేశీ పరికరాలు, సాంకేతికతను వినియోగించారు.



కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (%జూూ%) దీన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్టు.. నౌకా నిర్మాణ రంగంలో భారత్ సాధించిన ప్రగతికి, వ్యవస్థల అనుసంధానంలో మనకున్న నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. తీరానికి సమీపంలో ఉండే జలాల్లో వేగంగా, శత్రువుల కంటపడకుండా, అత్యంత కచ్చితత్వంతో కార్యకలాపాలు నిర్వహించేలా దీనిని ప్రత్యేకంగా డిజైన్ చేశారు.
ఐఎన్ఎస్ మాహెను ప్రధానంగా తీర ప్రాంతాల్లోని లోతు తక్కువ నీటిలో ఆపరేషన్ల కోసం రూపొందించారు. పెద్ద యుద్ధ నౌకలు వెళ్లలేని ఇరుకైన జలాల్లో ఇది సులువుగా కదలగలదు. యాంటీ-సబ్‌మెరైన్ ఆపరేషన్లతో పాటు, తీరప్రాంత గస్తీ, సముద్ర గర్భంలో మైన్‌లను అమర్చడం, నీటి అడుగున నిఘా వంటి కీలక బాధ్యతలను ఇది సమర్థంగా నిర్వర్తిస్తుంది. దీని పొడవు 78 మీటర్లు కాగా, సుమారు 1,100 టన్నుల బరువును మోయగలదు. గంటకు 25 నాట్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించే ఈ నౌక, ఒకసారి ఇంధనం నింపుకుంటే 1,800 నాటికల్ మైళ్ల దూరం ప్రయాణించి, 14 రోజుల పాటు నిరంతరాయంగా విధుల్లో పాల్గొనగలదు. దాదాపు నిశ్శబ్దంగా ప్రయాణించే దీన్ని 'సైలెంట్ హంటర్' గా పిలుస్తారు.ఈ నౌకలో అత్యాధునిక స్వదేశీ ఆయుధ వ్యవస్థలను అమర్చారు. ఇంటిగ్రేటెడ్ కంబాట్ మేనేజ్‌మెంట్ సూట్, డీజిల్ ప్రొపల్షన్, అడ్వాన్స్‌డ్ పవర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, మీడియం-ఫ్రీక్వెన్సీ సోనార్, మల్టీ-ఫంక్షన్ సర్వైలెన్స్ రాడార్ వంటివి ఇందులో ఉన్నాయి. తేలికపాటి టార్పెడోలు, మల్టీ-రోల్ రాకెట్ లాంచర్లు, స్వీయ రక్షణ కోసం రిమోట్ కంట్రోల్డ్ 30 ఎంఎం గన్‌తో పాటు, మైన్‌లను అమర్చేందుకు ప్రత్యేక రైళ్లను కూడా అమర్చారు.మలబార్ తీరంలోని చారిత్రక పట్టణమైన మాహె పేరును ఈ నౌకకు పెట్టారు. దీని చిహ్నంపై కలరిపయట్టు యుద్ధ విద్యలో ఉపయోగించే 'ఉరుమి' అనే వంగే కత్తి చిత్రాన్ని ముద్రించారు. ఇది చురుకుదనాన్ని, కచ్చితత్వాన్ని, ప్రాణాంతకమైన సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఈ నౌక లక్షణాలు కూడా అవేనని నేవీ అధికారులు తెలిపారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ నుంచి నౌకాదళం ఆర్డర్ చేసిన ఎనిమిది నౌకల్లో ఇది మొదటిది. మిగిలిన ఏడు నౌకలు 2027 నాటికి నేవీలో చేరనున్నాయి. ఈ శ్రేణి నౌకలు పూర్తిస్థాయిలో విధుల్లోకి చేరాక, పాతబడిన అభయ్-క్లాస్ కార్వెట్‌ల స్థానాన్ని భర్తీ చేస్తాయి. తద్వారా హిందూ మహాసముద్ర ప్రాంతంలో, వ్యూహాత్మక తీర మండలాల్లో పనిచేసే శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసే భారత సామర్థ్యం మరింత బలోపేతం

# రూపాయి పతనంపై మండిపడ్డ కాంగ్రెస్

**ఆనాటి విమర్శల వీడియోను పోస్ట్ చేసిన జైరామ్**

న్యూఢిల్లీ,**నవంబర్ 24,జర్నలిస్ట్ జర్నీ న్యూస్:**
అమెరికా డాలర్‌తో పోలిస్తే.. రూపాయి విలువ దారుణంగా పడిపోతుంది. శుక్రవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89 రూపాయలకి పడిపోయింది. రూపాయి విలువ రికార్డు స్థాయిలో అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడంతో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. 2013 యుపిఎ హయాంలో రూపాయి విలువ పడిపోవడంతో



అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో కాంగ్రెస్ కూడా మోడీపై మండిపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ నిరంతరం పతనం అవుతూనే ఉంది. ఇప్పుడు అది 90 రూపాయల కనిష్ట స్థాయిని దాటబోతోంది. 2013 జూలైలో తాను చెప్పింది ప్రధానికి గుర్తుందా అని అప్పుడు మోడీ అన్న వీడియోను సోమవారం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పోస్టు చేశారు. రూపాయి ఎంత వేగంగా పతనమవుతుందో చూడండి. కొన్నిసార్లు రూపాయి, ఢిల్లీలో ప్రభుత్వానికి మధ్య పోటీ జరుగుతున్నట్లు అనిపిస్తుంది. అయితే రూపాయి పతనంపై దురుద్దేశపూరిత వ్యాఖ్యలు చేసినా.. అలా అన్న వారి గౌరవం కూడా వేగంగా దిగజారిపోతుంది అని జైరాం రమేశ్ ఈ వీడియోకు జతగా పోస్టు చేశారు.022 ఫిబ్రవరి 24వ తేదీన రూపాయి విలువ 99 రూపాయలకి పడిపోయింది. గత మూడు సంవత్సరాలుగా అత్యంత కనిష్ట స్థాయిలోనే రూపాయి విలువ పడిపోతుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# విడుదలకు ముందే పెద్ది రికార్డులు

## చికిరి చికిరి పాటకు వందమిలియన్ వ్యూస్



విడుదలకు ముందే రికార్డులను తన ఖాతాలో వేసుకుంటోంది 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దానికి కారణం ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాటనే. ఈ పాట రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంటోంది. 16 రోజుల్లో అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల వ్యూస్‌ను (10 కోట్ల వ్యూస్) సొంతం చేసుకున్నట్లు టీమ్ తాజాగా తెలిపింది. దీంతో రామ్‌చరణ్ అభిమానులు సంబరపడుతున్నారు. మరోవైపు ఈ పాటలోని హుక్‌స్టెప్ కూడా బాగా వైరలవుతోంది. దీన్ని ఏకంగా సోషల్ మీడియాలో 5 లక్షల మందికి పైగా రీక్రియేట్ చేసినట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఇంతమంది దీన్ని రీల్స్ చేసినట్లు వెల్లడించింది. అలాగే హీరో నితిన్ కుమారుడు కూడా ఈ పాటకు చేతులు కదుపుతూ ఎంజాయ్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. చికిరి చికిరి... అంటూ సాగే ఈ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. బాలాజీ సాహిత్యం అందించారు. ఇందులో జాన్వీకపూర్ అచ్చియ్యమ్మగా కనిపించనున్నారు.

# మోక్షు డెబ్యూ.. హీరోయిన్ ఫిక్సా?



నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ తేజ.. టాలీవుడ్ ఎంట్రీ కోసం అటు సినీ ప్రియులు.. ఇటు అభిమానులు ఎంతో వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇదిగో.. అదిగో అంటూ కొన్నేళ్లు గడిచిపోయాయి. ఆ తర్వాత గత ఏడాది మోక్షు బర్త్ డే నాడు.. టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో డెబ్యూ మూవీ ఉంటుందని ప్రకటించారు.


కానీ ఆ సినిమా కార్యరూపం దాల్చలేదు. రద్దు కూడా అయినట్లే. దీంతో మోక్షు డెబ్యూ డైరెక్టర్ ఆయనే.. ఈయనే అంటూ ఇటీవల రకరకాల వార్తలు వచ్చాయి. రీసెంట్ గా బాలయ్య.. తన కుమారుడు ఎంట్రీ గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇఫీ వేడుకల్లో.. బ్లాక్ బస్టర్ హిట్ మూవీ ఆదిత్య 369కి సీక్వెల్ తో మోక్షజ్ఞ ఎంట్రీ ఇస్తాడని క్లారిటీ ఇచ్చారు.ఆదిత్య 369లో నటించి సూపర్ హిట్ అందుకున్న బాలయ్య.. ఇప్పుడు ఆయన కొడుకు ఆ మూవీ సీక్వెల్ తో హీరోగా పరిచయం చేయనున్నారు. క్రిష్ జాగర్లమూడి మోక్షు డెబ్యూకు దర్శకత్వం వహిస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందని.. త్వరలో అధికారికంగా ప్రాజెక్టు అనౌన్స్మెంట్ ఇవ్వనున్నారని సమాచారం.

అయితే ఇప్పుడు మోక్షజ్ఞ డెబ్యూ మూవీ హీరోయిన్ గురించి సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఫిమేల్ లీడ్ ను ఫిక్స్ చేశారని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ యంగ్ హీరోయిన్ రాషా తడానీ.. మోక్షు సరసన నటించనుందని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. అందులో నిజమెంతో తెలియకపోయినా.. వార్తలు మాత్రం వినిపిస్తున్నాయి.కాగా.. సీనియర్ బ్యూటీ రవీనా టాండన్, అనిల్ తడానీ కుమార్తె అయిన రాషా ఇప్పటికే బాలీవుడ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆమె చేసిన ఉయ్యమ్మ సాంగ్ ఫుల్ వైరల్ గా మారి అందరినీ ఆకట్టుకుంది. మంచి క్రేజ్ కూడా తెచ్చిపెట్టింది. ఇప్పుడు బాలయ్య కుమారుడి డెబ్యూ మూవీలో హీరోయిన్ గా నటించనుందని ప్రచారం జరుగుతోంది.అయితే ఇటీవల ఆమె టాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్టు అనౌన్స్మెంట్ వచ్చిన విషయం తెలిసిందే. ఘట్టమనేని వారసుడు, దివంగత కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఫస్ట్ మూవీలో హీరోయిన్ రోల్ కు రాషానే సెలెక్ట్ చేశారు. రీసెంట్ గా అధికారికంగా ప్రకటించారు. ఇప్పుడు మోక్షు డెబ్యూ మేకర్స్ కూడా రివీల్ చేస్తారని తెలుస్తోంది. మరి చూడాలి అందులో ఎంతవరకు నిజముందో.



రాషా తడానీ

# కెవిఎన్ ప్రొడక్షన్‌లో రావిపూడి




ఈతరం దర్శకుల్లో దర్శకుడు అనిల్ రావిపూడి వినోదం ప్రధానంగా ఆయన సినిమాలుంటాయి. ఈ ఏడాది సంక్రాంతికి వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్నారు. వచ్చే ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్‌గారు' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే తాజాగా ఆయన గురించి ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతుంది. దక్షిణాదిలో భారీ సినిమాలు చేస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్‌లో ఓ సినిమా చేయబోతున్నారని వార్తలొచ్చాయి. ఆ వార్తలు నిజమే అన్నట్లు ఆదివారం అనిల్ రావిపూడి పుట్టినరోజు సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టడంతో ఈ కాంబోలో సినిమా ఖాయమని క్లియర్ అయింది. అయితే ఇందులో హీరో ఎవరు? అనే వివరాలు వెల్లడించలేదు. ఇదే బ్యానర్‌లో చిరంజీవి – బాబీ కొల్లి సినిమా, యష్, విజయ్ ప్రాజెక్టులు ఉన్నాయి. అలాగే పవన్‌కల్యాణ్, లోకేశ్ కనకరాజ్ కాంబోలో కూడా ఓ సినిమా ఉంటుందని టాక్ నడుస్తోంది.

# ఫిబ్రవరి 13న స్వయంభు



హీరో నిఖిల్ సిద్ధార్థ అభిమానుల నిరీక్షణకు చిత్ర బృందం తెరదించింది. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభు' విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని 2026 ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. కొంతకాలంగా ఈ సినిమా నుంచి ఎలాంటి అప్‌డేట్ రాకపోవడంతో ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.విడుదల తేదీ ప్రకటన సందర్భంగా 'రైజ్ ఆఫ్ స్వయంభు' పేరుతో ఓ ప్రత్యేక వీడియోను కూడా రిలీజ్ చేశారు. ఇందులో యుద్ధ సన్నివేశాలు, భారీ సెట్టింగులు, నిఖిల్ వారియర్ లుక్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. మొత్తం మీద ఈ వీడియో గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఇక, ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని చిత్ర బృందం వెల్లడించింది. త్వరలోనే ప్రమోషన్లు పెద్ద ఎత్తున ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

'కార్తికేయ 2'తో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన నిఖిల్, ఈ చిత్రంతో పాన్ వరల్డ్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు చైనీస్, స్పానిష్, అరబిక్ భాషల్లో కలిపి మొత్తం 8 భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంయుక్తా, నభా నటేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తుండగా, ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. 'బాహుబలి' ఫేమ్ కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ, 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

# నటి శ్రద్ధాకపూర్‌కు గాయం



నటి శ్రద్ధాకపూర్ ప్రస్తుతం 'ఈతా'లో నటిస్తోన్న సందర్భంగా ఇటీవల ఈ సినిమా షూటింగ్‌లో ఆమె కాలుకు గాయమైంది. దీంతో అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా తన హెల్త్ అప్‌డేట్‌ను శ్రద్ధా పంచుకున్నారు. విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక అభిమాని గాయం ఎలా ఉందని పోస్ట్ పెట్టగా దానికి ఆమె రిప్లై ఇచ్చారు. 'పెద్ద దెబ్బ ఏం కాదు.. కాలి కండరానికి దెబ్బ తగిలి కొంచెం ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు విశ్రాంతి తీసుకోమన్నారు. నేను క్షేమంగానే ఉన్నా. త్వరలోనే మీ ముందుకు వస్తాను' అని చెప్పారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో 'ఈతా' తెరకెక్కుతోంది. ఇటీవల నాసిక్‌లో ఒక భారీ సెట్ వేసి షూటింగ్ నిర్వహిస్తుండగా శ్రద్ధా కాలికి గాయమైంది. భారీ కాస్ట్యూమ్స్ ధరించి డ్యాన్స్ వేస్తుండగా ప్రమాదం జరిగింది. ఎడమ కాలుకు గాయం కావడంతో షూటింగ్‌ను కొన్ని రోజులు నిలిపివేశారు . ఈ సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.

# సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న నవీన్ పోలిశెట్టి?



యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, మీనాక్షీ చౌదరి జంటగా మారి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం అనగనగా ఒక రాజు. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్ అంతా మంచి ఆదరణను అందుకున్నాయి. ఎన్నో ఏళ్లగా ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురుచూస్తూ ఉంది. ఎట్టకేలకు వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రాజుగారు దిగుతున్నారు అంటూ మేకర్స్ ప్రకటించారు. దీంతో అందరూ ఈ సినిమా కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ మధ్యనే నవీన్ పోలిశెట్టి ప్రమోషన్స్ తో అదరగొట్టాడు. అయితే అది కూడా మూడునాళ్ళ ముచ్చటగా మారిపోయింది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సంక్రాంతి బరిలో కూడా రాజుగారు రావడం లేదని తెలుస్తోంది. చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు, ప్రభాస్ ది రాజా సాబ్, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విజయ్ జన నాయగన్, శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి లైన్ లో ఉన్నాయి. ఇక ఇన్ని సినిమాలతో పోటీ తట్టుకోలేక రాజుగారు డ్రాప్ అయ్యారని, సంక్రాంతి రేసు నుంచి నవీన్ తప్పుకున్నాడని వార్తలు వస్తున్నాయి. అందుకే ప్రమోషన్స్ కూడా మధ్యలోనే ఆపేశారని సమాచారం. త్వరలోనే ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా తెలపనున్నారట. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాల్సి ఉంది.



# జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు డైరెక్టర్ మారుతి క్షమాపణ

ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా ఈవెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలపై చెలరేగిన వివాదంపై దర్శకుడు మారుతి స్పందించారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు ఆయన క్షమాపణలు తెలిపారు. ఎవరినీ అగౌరవపరిచే ఉద్దేశం తనకు లేదని, తన మాటలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే చింతిస్తున్నానని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో ఆదివారం సాయంత్రం 'రాజాసాబ్' ఫస్ట్ సింగిల్ లాంఛ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ.. 'ఈ సినిమా తర్వాత కాలర్ ఎగరేసుకుంటారు లాంటి మాటలు నేను చెప్పను. ప్రభాస్ లాంటి కటౌట్‌కు అవి చాలా చిన్న మాటలు' అని అన్నారు. ఈ వ్యాఖ్యలు 'కాలర్ ఎగరేయడం' అనే పదం తమ హీరోకు చెందిందని భావించిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు ఆగ్రహం తెప్పించాయి. దీంతో సోషల్ మీడియాలో మారుతిపై ట్రోలింగ్ మొదలైంది. ఈ వ్యవహారం ప్రభాస్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య మాటల యుద్ధానికి దారితీయడంతో మారుతి వివరణ ఇచ్చారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. "ఎన్టీఆర్ గారి ప్రతి అభిమానికి హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నాను. ఎవరినీ బాధపెట్టడం నా ఉద్దేశం కాదు. కొన్నిసార్లు ఉత్సాహంలో మాట్లాడినప్పుడు మాటలు తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. నా వ్యాఖ్యలు మిమ్మల్ని బాధపెట్టినందుకు చింతిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ పట్ల, ఆయన అభిమానుల పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని, తన ఉద్దేశాన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు మారుతి తన పోస్ట్‌లో వివరించి ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613